ప్రజల మాట ప్రగతి బాట

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం

# సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్సే రావాలి

- అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా
- 50, 51, 28 డివిజన్లలో విస్తృత ప్రచారం
- మంగళ హారతులతో ఘనస్వాగతం పలికిన మహిళలు





ప్రచారం చేస్తున్న బిగాల గణేశ్ గుప్తా,
వృద్ధురాలికి కరపత్రాన్ని అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి

ఖలీల్‌వాడి, నవంబర్ 2 : నగరంలో అభివృద్ధి, సంక్షేమం మరింత కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 50, 51, 28 డివిజన్ల (శివాజీనగర్, గురుద్వారా, గాజుల్‌పేట్, బ్రహ్మపురి కాలనీ)లో గురువారం విస్తృత ప్రచారం చేశారు. ఆయా డివిజన్లలో మహిళలు బిగాలకు పూలు చల్లి, మంగళహారతులతో స్వాగతం పలికారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో ఇంటింటికీ తిరుగుతూ నగరంలో చేపట్టిన అభివృద్ధిని బిగాల వివరించారు. నగరంలో ఐటీ టవర్ నిర్మించి యువతకు ఉద్యోగాలు ఇచ్చామని, ట్రాఫిక్, వర్షపు నీటితో ఇబ్బందులు తలెత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మినీ ట్యాంక్‌బండ్‌ను నిర్మించడంతోపాటు ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి, నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దినట్లు వివరించారు. తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే.. కొత్త సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు.

రూ.400లకే వంటగ్యాస్, సౌభాగ్యలక్ష్మి, అన్నపూర్ణ పథకం, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు నిర్మించి ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ దండు నీతూకిరణ్, సిర్ప రాజు, 50వ డివిజన్ కార్పొరేటర్ బట్టు రాఘవేందర్, మాజీ కార్పొరేటర్ కనకం సుధా సదానంద్, నాయకులు సంజయ్, 51వ డివిజన్ నాయకుడు రామడుగు బాలకిషన్, మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు పద్మ, శంభుని గుడి మాజీ చైర్మన్ మల్కాయి మహేందర్, రింకీ కౌర్, దిల్‌రాజ్‌సింగ్, నరేందర్, మాజీ కార్పొరేటర్ రంగు అపర్ణ, రంగు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికల పర్వం



పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువా కప్పుతున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

ఖలీల్‌వాడి, నవంబర్ 2 : బీఆర్ఎస్‌లోకి చేరికల పర్వం కొనసాగుతున్నది. అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా సమక్షంలో బీజేపీ నాయకుడు గైక్వాడ్ విఠల్‌తో పాటు సుమారు 500 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. నగరంలోని నాందేవ్‌వాడలో ఉన్న శివాజీ విగ్రహం వద్ద చేరికల కార్యక్రమాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. పార్టీలో చేరిన యువకులకు బిగాల గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో 60 ఏండ్లలో జరగని అభివృద్ధి, కేవలం తొమ్మిదేండ్లలో చేశామని అన్నారు. నగర ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరడానికి మినీ ట్యాంక్‌బండ్ నిర్మించామని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూకిరణ్, బీఆర్ఎస్ నాయకులు దండు శేఖర్, మాదరి శ్రీధర్, దారం సాయిలు, సిర్ప రాజు, యెనగందుల మురళి, బొబ్బిలి మురళి, ఎర్రం గంగాధర్, ధాత్రిక పరమేశ్వర్, అరవింద్‌సింగ్, పంచరెడ్డి సురేశ్, కొవ్వూరి జగన్, సంపత్, ముత్యాలు, మధుకర్, సంతోష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాలకు మద్దతుగా..



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఖలీల్‌వాడి, నవంబర్ 2 : నగరంలోని అన్ని డివిజన్లలో బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా నగరంలో చేసిన అభివృద్ధి, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బిగాలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బాజిరెడ్డికి మద్దతుగా ప్రచారం చేయాలని తీర్మానం




మల్లారంలో సమావేశమైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 2 : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా గ్రామాల్లో ఇంటింటా విస్తృతంగా ప్రచారం చేయాలని గురువారం మల్లారం, మల్కాపూర్ తండాల్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో నాయకులు తీర్మానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు ప్రతి ఇంటికీ తిరిగి ప్రజలకు వివరించాలని సూచించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, సర్పంచులు నగేశ్, హరిచంద్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌దాస్‌నాయక్, గాజుల శంకర్, బాల్‌రాజ్, లక్ష్మణ్, సుధాకర్, ప్రకాశ్ నాయక్, గోపాల్‌నాయక్, మోతీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- సీపీ కల్మేశ్వర్ సింగెనవార్ సూచన
- జిల్లా కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్




ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న సీపీ కల్మేశ్వర్, సిబ్బంది

నిజామాబాద్ క్రైం, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛ, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. నగరంలోని 1, 2, 4వ టౌన్ పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పాత కలెక్టరేట్ నుంచి ప్రారంభించిన ఈ ఫ్లాగ్ మార్చ్.. ధర్నా చౌక్, విజయ్ థియేటర్, ఎల్లమ్మగుట్ట, పూలాంగ్, న్యాల్‌కల్ రోడ్, పెద్దబజార్, నెహ్రూపార్క్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అర్హులందరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఫ్లాగ్ మార్చ్‌లో అదనపు డిప్యూటీ కమిషనర్లు జయ్‌రాం, గిరిరాజు, జితేందర్‌తో పాటు అసిస్టెంట్ కమాండెంట్ జితేందర్ నదావత్‌తో పాటు ఏసీపీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

నగరంలోని ఆరో టౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాలో ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆర్‌పీఎఫ్ (ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్)తో పాటు పోలీస్ సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అర్సపల్లి కమాన్, సీఎం రోడ్డు, సతీశ్ నగర్, ఆటోనగర్ తదితర ప్రాంతాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో నార్త్, సౌత్ సీఐలు సతీశ్‌కుమార్, వెంకట నారాయణ, నగర సీఐ నరహరి, ఎస్సై రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ-నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌లో సోదాలు

- రూ.2 లక్షలు విలువ చేసే గంజాయి స్వాధీనం



పట్టుబడిన గంజాయిని చూపుతున్న
రైల్వేపోలీస్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ టీం అధికారులు

నిజామాబాద్ క్రైం, నవంబర్ 2 : విశాఖ-నాందేడ్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో నిజామాబాద్ రైల్వేపోలీస్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ టీమ్ ఆధ్వర్యంలో గురువారం తనిఖీలు చేపట్టారు. ఓ బోగీలో అనుమానాస్పదంగా కనిపించిన బ్యాగులో తనిఖీ చేయగా... రూ.2 లక్షల విలువ చేసే 8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. దాడుల్లో రైల్వే ఎస్సై తాహూనాయక్, సిబ్బందితో పాటు ఎక్సైజ్ సీఐ దిలీప్, ఎస్సై మల్లేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మద్యం గుర్తింపునకు ప్రత్యేక యాప్

- ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి

నిజామాబాద్ క్రైం, నవంబర్ 2 : ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యాన్ని గుర్తించేందుకు VERIT అనే ప్రత్యేక యాప్‌ను రూపొందించామని నిజామాబాద్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడైనా అక్రమ మద్యం నిల్వ ఉంచితే హైదరాబాద్‌లోని ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో 1800-425-2523 టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం VERIT అప్లికేషన్‌ను రూపొందించిందని, లిక్కర్ బాటిల్ మీద ఉంటే EAL QR కోడ్‌ను ఈ అప్లికేషన్ ద్వారా స్కాన్ చేస్తే, ఆ బాటిల్‌ను ఎక్కడ తయారు చేశారో వివరాలు తెలుస్తాయని వివరించారు. కల్తీ మద్యాన్ని అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.